ఆంధ్రయువజన ఫెడరేషన్ పక్షపత్రిక

సంపుటి 2 | 1948 జూన్ 5 | సంచిక 7

తిండని ఎంగిలికూతలు కూశారు. ఈరోజు ఆ 'మాక్సువెల్' చిత్తా ఆజ్ఞలమీద అధికారం వహిస్తూ న్నవారే ఏవిధంగానూ రుజువులు లేక ఊరుకున్నారు.

ఈ రోజూ అదే జరుగుతోంది, తెలంగాణా విషయంలో కమ్యూనిస్టుల విషయంలో, బ్రిటిష్ వార్తాసంస్థ భాగంగా ఇండియాలో పనిచేస్తున్న ఎ పి ఐ. "నైజాంలో కమ్యూనిస్టుల

రూటర్ అబద్ధాలకు తెలుగుపత్రికల పక్కతాళం

అసత్య ప్రచారం సిగ్గుచేటు

నానాటికి అభివృద్ధి చెందుతున్న అభివృద్ధి శక్తుల బలాన్ని ఎట్టివిధంగానూ అడ్డలేక అభివృద్ధి నిరోధకులు ఘోషిస్తారు, కుట్రలు దిగుతూ వచ్చారు. 1924 సం॥ లో జినివోవ్ లేఖను సృష్టించారు. 1942 లో ఇండియన్ కమ్యూనిస్టుపార్టీ 'మాక్సువెల్' దగ్గర డబ్బు

కలుయిక" అన్ని పత్రికలకు పంపిన వార్త ఇది. యుగోస్లోవియా ప్రజానాయకుడు టిటోను

(గురువారం 11వ పేజీలో)



మూడో ఆర్డినెన్సు

కాంగ్రెసు మంత్రుల పరిపాలన ప్రారంభమయి రెండున్నర సంవత్సరములు పూర్తిగా లేదు. ఇప్పటికి కప్పుడే ప్రజాద్రోహం పేరుతోను, శాంతిభద్రతల పేరుతోను రెండు నిరంకుశ చట్టాలు చేయబడ్డాయి. ప్రజల పౌరసత్వహక్కులు మంటగలపబడ్డాయి. తినటానికి తిండి, కట్టుకొనుటకు గుడ్డ అడిగిన కార్మిక కర్షకులపైన, మధ్యతరగతి ప్రజాసామాన్యంపైనా యీ చట్టాలు ప్రయోగింపబడ్డాయి. పెట్టుబడిదార్లకు ఏజన్సీలుగా పని చేస్తున్న కాంగ్రెసు ప్రభుత్వాలు యీ చట్టాలతో ప్రజాందోళనను నిర్మూలించలేకపోయాయి. రోజురోజుకు క్లిష్టమవుతున్న ఆర్థిక పరిస్థితులు, ఆర్థికమాంద్య ప్రభావాన్ని ప్రజాసామాన్యపు నెత్తికి రుద్దుటకు తోడ్పడుతున్న ప్రభుత్వ పంథా ప్రజలలో మరింత ఆందోళనను రేకెత్తించాయి. ప్రజా ఉద్యమాలను అణచుటలో మొదటి రెండు నిరంకుశ చట్టాలు తామాశించిన ఫలితాలను తేలేదని “ప్రజారక్షణ చట్టం” ను మరింత కఠినం చేయు పేరుతో మద్రాసు ప్రభుత్వం మార్చి 25 న మూడవ నిరంకుశ చట్టాన్ని మరియొకదానిని రాష్ట్ర ప్రజలపై ప్రయోగించింది.

ఈ ఆర్డినెన్సు ప్రకారం ప్రభుత్వం డిటెయిన్ చేయుటకు అవసరమని ప్రకటించినవారి నెవరినైనా దాగుకొనుటకు ఆశ్రయమిచ్చినా చివరకు అన్నపానీయాలు యిచ్చినా - వారికి “మూడు నెలలకు తక్కువగాకుండా - రెండు సంవత్సరాలు మించకుండా శిక్ష విధించవచ్చు. ఇదిగాక వెయ్యి రూపాయిలవరకు జరిమానా విధించవచ్చు.” ప్రభుత్వం డిటెయిన్ చేయదలచినవారని ప్రకటించినవారితో సంబంధమున్న కరపత్రములుగాని, ప్రకటనలుగాని ప్రచురించినా, ప్రచారంలో పెట్టినా పైవిధంగానే శిక్షార్హులు. ప్రభుత్వం డిటెయిన్ చేయుటకు ప్రకటించినవారి అరెస్టు సందర్భంలో ఎట్టి అఘాయిత్యాలు జరిగినా, అక్రమ పద్ధతులు అవలంబించినా కోర్టుకు అప్పీలు చేసుకొను హక్కు తొలగింపబడింది. ఇంతేయింతవరదాకా అనేకమంది డిటెన్యూలు తమ అరెస్టు సందర్భంలో జరిగిన అక్రమచర్యలను సుప్రీం/హైకోర్టులో ‘హెబియస్ కార్పస్’ పిటిషన్లు పెట్టి టు - యికముందు డిటెన్యూలు చేయు హక్కును-ఆర్డినెన్సు హరించుతుంది. పోలీసు అధికారులకు యిష్టమొచ్చినట్లు ప్రవర్తించుటకు సర్వస్వాతంత్ర్యం ప్రసాదిస్తుంది.

ఈ ఆర్డినెన్సును ప్రయోగించుచూ ప్రభుత్వము తన ప్రకటనలో “మలబారు, కృష్ణా, తంజావూరు జిల్లాలలో జరుగుచున్న కమ్యూనిస్టు అల్లరులను అణచుటకు యీ ప్రజారక్షణచట్ట నిబంధనలు పటుతరమొనరించుటకు యీ శాసనం చేయవలసి వచ్చింది” అని తెలియజేసింది. ప్రభుత్వం పెట్టుబడిదార్లకు అమ్ముడుపోయి ప్రజావ్యతిరేక పంథాను అనుసరిస్తుండే-ప్రజాసామాన్యం ఈ మార్గాన్ని నిరసిస్తున్నారు. ఈ ప్రజాందోళనను ప్రభుత్వము కమ్యూనిస్టు బూచి చూపి అణచ తలంచుతుంది. అందుకు ఇట్టి నిర్బంధచట్టాలు ప్రవేశపెట్టుతుంది. చివరకు తన ఆజమాయిషీలో నడుపబడు కోర్టులలో కూడ ప్రభుత్వం తన చర్యలను రుజువుచేసుకోలేని స్థితిలో ఆర్డినెన్సు ప్రకారం జరిపే చర్యలకు అప్పీలు లేకుండా చేసింది. దీనినుండి ప్రభుత్వం అరెస్టు చేసి డిటెన్యూలుగా యుంచదలచినవారికి కోర్టుసాయంకూడా తిరస్కరింపబడింది. ఈ నిరంకుశ ఆజ్ఞలను బలపర్చుకొనుటకు “హైకోర్టులో విడుదలకోసం అర్జీలు విచారించునప్పుడు కోర్టువారు కోరిన సమాచారమును ప్రభుత్వం తెలుపుచున్నారు. అందువలన రహస్యంగా యుండదగిన సమాచారం బయటపడి శాంతిభద్రతలను కాపాడుటకుగాని, దాగొని రహస్యకుట్రలు చేస్తున్నవారిని పట్టుకొనుటకు అభ్యంతరం కల్గుచున్నది” అని ప్రభుత్వం ప్రకటించింది. ఈ అభూత కల్పనకన్న తమ బలహీనతలు, పోలీసు అధికారులు అనుసరించుచున్న నిరంకుశ, శాసనవ్యతిరేక పద్ధతులు కోర్టు ఖండించుటచేత రక్షితుల ఈ కనీస హక్కులను తొలగిస్తున్నామన్న సత్యాన్ని ప్రకటించుకొన్నా - ప్రభుత్వ ప్రకటనలో కొంత విలువ యుండేది.

మూడవ ఆర్డినెన్సు పేరుతో ప్రభుత్వం పొందే విశేష నిరంకుశాధికారాలు ప్రభుత్వ బలాన్ని గాక, బలహీనతను, ప్రజలనుండి దాని యొక్క త్వరగా దూరమవుతుందని రుజువు చేస్తుంది. ప్రజాహక్కులను నిర్మూలించి పెట్టుబడిదార్ల, జమీందార్ల లాభాల రక్షణకై ప్రభుత్వం యొక్క పాటుపడేది రుజువుచేస్తుంది. మలబారు జిల్లాలో ప్రజలు క్షామపరిస్థితులను ఎదుర్కొన్నా ప్రజల ప్రాణాలు రక్షించుటకు యీ ప్రభుత్వానికి పట్టలేదు. కాని మిరాసీదార్ల, జమీందార్ల ధాన్యపుగాదులను రక్షించుటకు యీ నిరంకుశ చట్టాలు అమలు జరుపుతున్నారు. జనపవిత్రులను నిలవలేక ఎప్పుడు పట్టుకొని ఏకేసూలే విడుదలయిన ఆలపాటి కుటుంబరావును ఎందుకు వదిలారని అడుగ సాహసించే రైతాంగంపైన, పెట్టుబడిదార్ల దోపిడి నిరోధించి పోరాడ సాహసించిన కార్మికవర్గంపైన అమలుపర్చుటకు ఈ నూతన చట్టం. ప్రభుత్వం చెప్పుకొనే ప్రజారక్షణకై యీ చట్టాలు చేసిన - కాంగ్రెసు ప్రభుత్వ హయాంలో యెందరు దొంగమార్కెటుదారులు, పెట్టుబడిదారులు శిక్షింపబడ్డారని ప్రశ్నించుతున్నాం. ప్రభుత్వం ప్రజల పేరుతో రక్షించుచున్నది నూటికి 95 మంది ప్రజాసామాన్యాన్ని గాదు నూటికి 5 గురుగా యున్న ధనికులను మాత్రమే. ప్రజల రక్షణ పేరుతో అమలుజరుపబడ్డ యీ చట్టంకూడ అందుకే తోడ్పడుతుంది.

ప్రభుత్వం నేటి ప్రజావ్యతిరేక పంథాను వదలి ప్రజాసమస్యలు పరిష్కరింపనిదే నిర్బంధవిధానంతో ప్రజాందోళనను అణచలేదని మరియొకమారు హెచ్చరిస్తున్నాం. ఈ విషయంలో ప్రభుత్వ నిర్బంధవిధానాన్ని బలపర్చుటలో యితరపత్రికలకన్న ఒక అడుగు ముందుండే “ఆంధ్రపత్రిక” మాటలనే ప్రభుత్వానికి యెత్తిచూపటం ఉచితమనుకుంటాం.

“అధికారములో నున్న కాంగ్రెస్‌వారు పరిపాలనలో జీవమును ప్రవేశపెట్టజాలక, ఒక నూతన ఉత్తేజమును కల్గించలేక, వెనుకటి ధోరణిని, దృక్పథమును మార్పుచేయలేక ప్రజల అనురాగమును కోల్పోయిరి.

“...ఇపుడు అరాచకమును అణచివేయుటకని, శాంతిభద్రతల కాపాడుటకని, సామాన్య పౌరసత్వ హక్కులను హరించివేయు అర్డి

(మిగతా 5 వ పేజీలో)

శిక్ష

చిన్నకథ

రచన: సత్యం

"నా యూల, దొరక్కుండా పారిపోదా మనుకొన్నడు. ఎక్కడికి పోతుండో యీడి తాతపక్కలోకి ?"

"ఆ ముఖం చూడు ఎట్లావుందో-జంగురు పిల్లి ముఖం వాడూ..."

"పట్టి నాలిముచ్చు, సేలమాపులు చూడు- ఎట్లా చూస్తున్నాడో"

"ఇంకా అట్టిపెట్టు రేదుకళ, రెండు పిన్నక"

"ముదనష్టపు వచ్చినోడు - చూస్తా కెంమకు పచ్చిడిపచ్చిడిగా చితగ్గొట్టక"

"వీడ్ని - నాకు వదలండి - సఫా సఫా చేస్తాన్."

అని తలోక విధంగా మాట్లాడు కొంటున్నారు.

"ఇదిగో - తొందరపడమాకండి! అంతా శాంతంగా ఉండండి. ఇతను ఏమేమి జేశాడో మాలో చూచినవాళ్ళుంటే చెప్పండి. తరువాత ఏం చెద్దామో నిర్ణయించుదాం." అన్నాడు రామయ్య ఎత్తైన ప్రదేశముమీద నుంచొని, ప్రక్కనే రెండు చేతులు వెనక్కు విరిచికట్టుబడి తలవంచుకొని ఉన్న అతన్ని చూపిస్తూ.

"నే చెప్పుతా - నే చెప్పుతా" అంటూ ఒక్కసారి అంతా లేచారు.

"తొందరపడమాకండి. ఒకొక్కక్కరే వచ్చి చెప్పండి."అని రామయ్య తిరిగి హెచ్చరించాడు.

ప్రక్కనే కూర్చున్న సుబ్బయ్య ముందుగానే లేచి, "నేను ముందు చెబుతా"అన్నాడు.

అంతా నిశ్శబ్దంగా కూర్చున్నారు.

"నిన్న మీరు ఇక్కడ లేనప్పుడు యీ దుర్మార్గుడు ఎంతపని చేశాడనుకొన్నారు" అంటూ ప్రారంభించాడు సుబ్బయ్య.

"మీరు లేరని తెలిసిందిగామాలు, యిక వీడ్ని పట్టటానికి పగ్గాలున్నాయనుకొన్నారా! అబ్బ - ఇంటింటికి వాళ్ళను తిప్పి వీడు చేసిన పనులా ! అదిగో - ఆ పెంకుటిల్లు చూపించి దగ్గరుండి మరీ తగలబెట్టించాడు. ఒకసారి అరిపోతే - పైపెంకులన్నీ తీసి పెట్రోలుపోసి మరీ తగలబెట్టించాడు. ఇంక వెళ్ళిపోతారు గందా అనుకొన్నా. కాని - ఈ దొంగ లం...చూడు, ఎట్లా చూస్తున్నాడో-సంఘం ఆఫీసు ఇదేనని చూపించి పుల్లపుల్లకీ కిరసనాయిల్ పోసి అంతా తగలడేదాకా ఎదురుగా కూర్చున్నాడు. ప్రాణం పోతే పోయింది, చెట్టు దిగొచ్చి, ఎత్తి మంటలో పడేద్దామనుకొన్నా. కాని - తొందరపడకూడదని..."

"ఎంత తెలివి తక్కువపని చేశావురా?" అని జనంలోంచి కేకవేశారు.

"తెలివి తక్కువపనే చేశా. కాని-ఎక్కడికి పోతాడులే - దెబ్బకు దెబ్బ తీయలేక పోతామా ? అని ఊరుకొన్నా. ఇంతలోకే దూరంగా మీ కేకలు వినపడ్డాయి. పారిపోయారు గాడిదకొడుకులు. ఆ బజార్లో జరిగిన సంగతులు మన సీతమ్మగారు చెప్పుతుంది" అని కూర్చున్నాడు.

దూరంగా కూర్చున్న సీతమ్మ లేచి దగ్గర కొచ్చింది. జుట్టంతా రేగుంది. కంటిలోని ఎర్రని చారలు స్పష్టంగా కనబడుతున్నాయి.

"ఏమని చెప్పను నాయనా - నిన్న సీతమ్మాకి చరలు వెళ్ళబోశానంటే నమ్మండి. ఆ పందుల్ని నాలుగింటిని వెంటబెట్టు కొచ్చాడు. ఇట్లో దూరటం ఇంట్లో వున్న వన్నీ దోచుకోవటం - ఇదీ వరుస.

ఇంతటితో పోయారా...వీడి జిమ్మడ "అని ఒక్కసారి వాడిమీద మెటికలు విరిచి- "చెప్పటానికి నోరురావటంలేదు" అంటూ ముఖాన కడ్డంగా గుడ్డ పెట్టుకొని ఏడవడం మొదలుపెట్టింది.

"ఫరవాలేదు - చెప్పమ్మ. ఈ మాత్రానికే ఇద్దైతే ఎట్లా" అని రామయ్య వారించిన తరువాత, కళ్లు తుడుచుకొని, ముఖంమీద పడు తున్న వెంట్రుకల్ని సర్దుకొని తిరిగి చెప్పటం ప్రారంభించింది.

"మా యింటిపక్కనున్న ఖాసిం అన్నయ్య జ్వరంతో నెలరోజులనుంచి బాధపడుతున్నాడు. వాళ్ళ యింట్లోకి పోయేసరికి ఏం జరుగుతుందో అని అనుమానంతోనే ఊపిరి బిగపట్టుకు చూస్తున్నాం. ఇంతలోకే ఆ ఖాసిం అన్నయ్యను బడబడా బజార్లో కీడ్చుకొచ్చి ఈతబెత్తుకు పెట్టి, "కాఫర్ - నీకు మంగ మెంగ కురా ?" అని ఒకటేకొట్టటం కొట్టారు. అబ్బ - ఒళ్ళంతా రక్తమే - అంతటితో ఆగారా ! ఆ ఇంటి కెమునగావున్న చెట్టుకు రెక్కలిరగదీసి కట్టి - ఆ మానవతిని - నిండు గర్భిణి-ఇద్దాంనచ్చింటని - బైట కీడ్చుకొచ్చి ఆ అన్నయ్య ఎదురుగానే - గుడ్డలన్నీ ఊడ తీసి - అబ్బ - ఆ యిల్లాలు ఎంత ఏడ్చిందను కొన్నారు. కాని ఆరాక్షసులు దానిదొక్కలు వరసగా - అబ్బ - నడి వీధిలోనే - ఎదురుగానే..." బిగ్గరగా ఏడవటం ప్రారంభించింది.

ప్రక్కనే నుంచున్న వాలంటీరు దగ్గరి గొడ్డలి లాక్కొని "ముక్కలు ముక్కలుగా నరుకుతానుండండి లం..."అంటూ ముందు కొచ్చిన వెంకయ్యను ఆపేసరికి రామయ్యకు తలప్రాణం తోకకొచ్చింది. సీతమ్మను ఓదార్చి ఇంకా ఏమన్నా చెప్పేదుందమ్మా?" అని అడిగాడు.

"లేకేం నాయనా - చాలా ఉంది. చెప్పటానికి నోరు రావటంలా. కాని ఒక్క సంగతి మాత్రం తప్పకుండా చెప్పాలి. ఆ పందుల్ని ప్రాణాల్తో పోనియ్యదల్చుకోలా - "ప్రతీన నాలుగురోజులు వారుసంగానే ప్రాకాలి. పిరికోళ్ళకి నూరు చావులు. ఇవ్వాళ ఆమె వంతైంది. రేపు మనవంతు వస్తుంది. పదండి పోదాం. ఇవ్వాళ చస్తే రేపటికి రెండు."అని మేం పదిమందిమి దొరికిందల్లా పుచ్చుకొని కలియబడ్డాం. పిరికిపందలు - పారిపోతూ - పారిపోతూ కాల్చారు. మన లక్ష్మికి తొడలో గుండు తగిలింది. పారిపోయారు - కుక్కల కొడుకులు - లేకపోతేనా?"అని ఒక్కసారి 'ఖాండించి' రామయ్య ప్రక్కనున్న అతని ముఖంమీద ఉమ్మేసి పోయి కూర్చుంది.

ఈ విషయాలు వింటూ సరిపోతాయనుకొంటాను. లోకడ ఇతను చేసినవి చాలా ఉన్నాయి. ఇతని మూలంగా ఎంతమంది కొంపలు వదలి పెట్టి దేశాలమ్మటి తిరుగుతున్నారో మీ కందరికీ తెలుసు. నిరుడు సంవత్సరం తాతయ్యను చంపించిన విషయం మీరు యింకా మరచి పోయి ఉండరు. అందువల్ల ఇంతవరకు చాలు.

(తరువాయి 4వ పేజీలో)

మలబారులో కాంగ్రెసువారి రామరాజ్యం

మలబారులో కాంగ్రెసుమంత్రుల హయాములో 'రామరాజ్యాన్ని' గురించి బొంబాయి పత్రిక ఫ్రీ ప్రెస్ జర్నల్ ప్రత్యేక విలేఖరి పర్యటనచేసి ఈ క్రింది విషయాలను మే 14న రాశాడు

"కమ్యూనిస్టుపార్టీ కార్యాలయాలపై, కమ్యూనిస్టులున్న కార్మికసంస్థల కార్యాలయాలపై మలబారు స్పెషల్ పోలీసులు దాడులుచేసి నామరూపాలు లేకుండా ధ్వంసం చేశారు. పఠనమందిరాలు, గ్రంథాలయాలను అనేక పుస్తకాలను, తగలబెట్టారు కాంగ్రెసు కమిటీలు, కమ్యూనిస్టుల, వారి అభిమానుల పేర్ల పట్టీలను తయారుచేసి పోలీసులకిచ్చారు ఆ పేర్లను చేతులో బట్టుకొని పోలీసులు ప్రతి గ్రామంలోనూ రాత్రింబవలు వేట ప్రారంభించారు

"పోలీసుల వాతబడకుండా ఉండటమనేది లేనేలేదు. ఎవరైనా పట్టుబడితే సర్వసాధారణంగా జరిగేది, వారి చేతులువెనక్కి కట్టి తుపాకితో బాటన్‌ఛార్జి చేయటం. ఏ కమ్యూనిస్టూ అతని జీవితంలో తిరిగి కమ్యూనిజంగూర్చి ఆలోచించకుండా ఉండటానికి యిలా చేస్తున్నారట.

బాటన్ ఛార్జీ (కొట్టూ) జరుపుతూ జొన్నలు కావాలా వద్దా? అని పదేపదే అడుగుతారు పోలీసులు కావాలి - జొన్నలు తింటాను బాబో అని అనేదాక పోలీసులు కొడ్తూనే వుంటారు [మలబారులో ప్రజలకి 4 ఔన్సులు బియ్యం 4 ఔన్సులు (ఒకప్పుడు ఇంకా ఎక్కువగా) జొన్నలు తిన మంటున్నారు అప్పటివారికి జొన్నలు తినే అలవాటు లేక కలరా, నీళ్ళ విరోచనాలు మొదలగు జబ్బులు వస్తున్నాయి అందుకనే జొన్నలుతిని తీరాలి అనే నిర్బంధానికి వ్యతిరేకంగా అప్పటి ప్రజలు ఆందోళన చేస్తున్నారు. సం"]

"దొరికిన మనిషిని పై కార్యక్రమానికి గురిచేసిన తర్వాత అతనిని ప్రజా సంస్థల నుండి రాజీనామా యిమ్మని బలవంతం చేస్తారు. దాని తర్వాత అతని దగ్గరే పదకొండు రూపాయలు వసూలుచేసి అతనికి ఒక లాగీ ఒక ఖ్యాటీలేటు ఇచ్చి, అతని స్నేహబృందమైన ప్రజాసేవకులను పట్టుకునేందుకు, గ్రామాలపైన దాడులలో తమతో పాటు రమ్మంటారు అతను రాకుంటే ఇంకా ఘోరంగా హింసిస్తారు దొరికిన వారినందరినీ పోగుచేసి "కమ్యూనిస్టుపార్టీ నశించాలి" "జొన్నలు తింటాం"అని నినాదాలు చేయమంటారు "తన పూర్వ చరిత్రచెప్పి, దానికి క్షమాపణ చెప్పుకుని, ఇకనుంచి జీవితాంతము వరకు కాంగ్రెసునే బలపరుస్తానని బహిరంగ సభలలో ఎర్రజండాలను కాలుస్తూ ప్రతిజ్ఞను తీసుకున్న మనుష్యులకుఒక సర్టిఫికెట్ ఇస్తారు

పై విషయాలుకాక మాలెఫిర్కా కమ్యూనిస్టు కమిటీ ప్రచురించిన క్రింది లెఖలు చూస్తే కాంగ్రెసు పోలీసుల 'రామరాజ్యం' అంకెల్లోనే చూడవచ్చు

దెబ్బలు కొట్టబడి వారు	4100
అరెస్టయినవారు	240
ఘోరంగా హింసింపబడి తర్వాత వదలబడ్డవారు	180
తగులబెట్టబడ్డ షాపులు	2
దోపిడీ చేయబడ్డ షాపులు	52
తగులపెట్టబడ్డ పఠనమందిరాలు	1
దోచుకోబడ్డ పఠనమందిరాలు	4
దోచుకోబడ్డ ఇళ్ళు	154
షాపులలో దోచుకోబడ్డ వాటిఖరీదు రు	5000
ఇళ్ళలో దోచుకోబడ్డ వాటిఖరీదు	70,000
హింసింపబడిన స్త్రీలు	120
మానభంగం చేయబడ్డ స్త్రీలు	1

పై లెక్కలు ఒక ఫిర్కాలోవి మలబారు అంతటా ఇలాగే పోలీసుపాలన కొనసాగుతోంది. ప్రజలు నిరంకుశ నిర్బంధవిధానానికి వ్యతిరేకంగా, ఎర్రజెండా గౌరవం కాపాడుతూ ముందుకు పోతున్నారు

(3వ పేజీ తరువాయి)

ఇక ఇతన్ని ఏవిధంగా శిక్షించాలో నిర్ణయించాలి అంతకుముందు ఇతను ఏమిసమాధానం చెప్పుకొంటాడో అవకాశం ఇద్దాం" అని రామయ్య అనేసరికి,

"వల్లకాదు, వల్లకాదు" అని కేకలు వేశారు.

"అది సరైన పద్ధతి కాదు. అతన్నికూడా చెప్పనివ్వండి తరువాత చూద్దాం" అని సముదాయించి "నీవుకూడా ఏమన్నాఉంటే చెప్పుకో" అన్నాడు అతని వంకతిరిగి

"ఈ చెప్పినవన్నీ యదార్థాలు క్షమించాలి గడ్డితిన్నాను సంఘం చెప్పినట్లు వింటాను" అన్నాడు తలెత్తకుండానే

"క్షమించాలంట-దొంగలం"

"క్షమించటానికి వీల్లేదు"అసలు ఉరితీసి ఊరిమధ్య వేలాడ తియ్యాలి" అని తలోక విధంగా మాట్లాడటం ప్రారంభించారు

"ఇంకెక్కడ ఇతన్ని ప్రాణాల్తో వదలిపెట్టడం మంచిదికాదని మీ అందరి అభిప్రాయంలాగా కనపడుతోంది. అయితే అవిధంగా నేచేద్దాం. కాని అందరి విషయంలో మాత్రం ఈవిధంగా కాదు మన వ్యతిరేకులైనంతమాత్రాన చంపెయ్యాలని కాదు తెలిసో తెలియకో,తాత్కాలిక అవసరాలకో మనల్ని వ్యతిరేకించవచ్చు. అటువంటి వారికి తగిన విధంగా శిక్షవేస్తూ ఉండాలి. ఇదిమార్గం మనం మరచిపోకూడదు కాని ఇతని విషయం మాత్రం అట్లాకాదు మీ అభిప్రాయం ప్రకారం ఉరి తీయాల్సిందే ఉరితీసి కోర్టుప్రక్కన చింతచెట్టుకు వ్రేలాడ కడదాం మిగిలినవాళ్ళకు బుద్ధివస్తుంది"

"అంతే అంతే" అని అంతా కేకలు —

"అయితే ఇతను లోగడ దోచుకొన్న మన ఆస్తినంతటిని వెంటనే సంఘం స్వాధీనం చేసుకొని ఎవరిదివారికి పంచిపెడుతుంది మళ్లీ వాళ్లు రావచ్చు నిన్ననే ప్లానులు వేసుకొన్నారు కాబట్టి మనం జాగ్రత్తగా వుండాలి" అని రామయ్య అనగానే ఇద్దరు వాలంటీర్లు ప్రక్కనున్న అతనిని తీసుకుపోయారు అంతా ఒక్కసారి లేచి,—

"ఆపగలేరోయి
అడ్డగలేరోయి
అంతిమ విజయం
పొందుట తథ్యం"

అంటూపాడుకొంటూసాగిపోయింది ప్రజారథం

సంపాదకీయ వ్యాఖ్యలు

మద్రాసుప్రభుత్వ నిర్బంధ విధానం

"సోషలిస్టులుగాని వారిసానుభూతి పరులు గాని బహిరంగంగాగాని రహస్యంగాగాని, సమావేశాలు, ఊరేగింపులు వగైరా జరుప రాదంటూ" విజయవాడలోనూ, చుట్టుపట్ల 6 మైళ్ళలోనూ 144 సెక్షన్ జారీచేయబడింది ఈ ప్రభుత్వ ఆర్డరును నిరసించుతూ ఆంధ్ర సోషలిస్టుపార్టీ కార్యవర్గసభ్యులైన బులుసు రామకృష్ణరావు యిలా ప్రకటన చేశాడు

"కాంగ్రెసువారు ఏకపార్టీ, ఏకజెండా, ఏకనాయకత్వము అను ఫాసిస్టు నినాదాన్నిస్తూ సోషలిస్టు కార్యకలాపాలను నిషేధించుటద్వారా ఆచరణలో ఫాసిస్టు విధానాన్ని రుజువు చేస్తూంది" అని అన్నాడు. "కాంగ్రెసు ప్రభుత్వాలు తమ మిత్రులను శత్రువులుగా మార్చుకోరాదనీ, తన నియంతృత్వ విధానాన్ని వదలి ప్రజాస్వామికాన్ని నిలబెట్టుకోవాలనీ" హెచ్చరించాడు

సోషలిస్టుపార్టీ సమావేశాలపై 144 సెక్షన్ జారీచేయడాన్ని కాంగ్రెసు ప్రభుత్వము అనుసరించుతున్న ఫాసిస్టు విధానాన్ని ఖండించడంలో రామకృష్ణారావు గారిని పూర్తిగా బలపరుస్తున్నాము జర్మనీలో ఫాసిస్టు ప్రభుత్వం యిదేవిధంగా ముందు కమ్యూనిస్టులపై దాడితో ప్రారంభించి, తరువాత సోషలిస్టులను అణచివేసి కోటీశ్వరులని యంత్రృత్వప్రభుత్వాన్ని స్థాపించిందనేసత్యాన్ని వారికి గుర్తుచేస్తున్నాము.

కాని ఈ చారిత్రక సత్యాన్ని గుర్తించక పోవడంవల్లనే రామకృష్ణారావుగారు తమపార్టీ "అరాచకం ప్రబలకుండా శాంతిస్థాపనా కార్యకలాపాలలో భారత ప్రభుత్వాన్ని బలపరుస్తున్నామనీ", "కాంగ్రెసు ప్రభుత్వానికి మిత్రులమనీ" చెప్పుకుంటున్నారు

భారత పెట్టుబడిదారులకు, భూస్వాములకు ప్రతినిధులైన కాంగ్రెసు నాయకత్వం సామ్రాజ్యవాదులతో రాజీపడి, ప్రజాపుద్యమాలను అణచివేస్తూంది. అదిగ్రహించకుండా సోషలిస్టులు తాము "కాంగ్రెసు ప్రభుత్వానికి మిత్రులమని" చెప్పుకున్నంతకాలం నిర్బంధవిధానాన్ని ఎదుర్కోలేరు ప్రజాపుద్యమాలను, పౌరహక్కులను పెట్టుబడిదారీ దాడినుండి రక్షించలేరు.

నెన్నుల జారీజేసింది వ్యాధి ఒకచోటనుండగా వేరొకచోట చికిత్స జేసినట్లున్నది ప్రభుత్వ చర్య ప్రభుత్వ లక్ష్యము నిర్బంధ విధానమునందు గాక నిర్మాణాత్మకమైన విధానము వలన సులభముగా శీఘ్రముగా సిద్ధింపగలదు.

"..నిర్బంధ విధానమువలన ప్రజా ఉద్యమము బలపడునని ప్రస్తుత ప్రభుత్వ నిర్వాహకులకు స్వానుభవమువల్లనే తెలిసినదే !!

తమ పక్షీయులయిన 'ఆంధ్రపత్రిక' వారి హెచ్చరికయైనను నేటి ప్రభుత్వయంత్రాన్ని నడిపే కాంగ్రెస్ నాయకుల మెదడుకు తగిన మేతగా గలదని అనిస్తున్నాం.

దక్షిణ ఇండియా రైల్వే సమ్మె

దక్షిణ ఇండియా రైల్వేలో డ్రయివర్లు, ఫైర్మన్ వగైరా రన్నింగ్ స్టాఫ్ ప్రారంభించిన సమ్మె నానాటికి తీవ్రమౌతూంది. ప్రభుత్వం, పెట్టుబడిదారీ పత్రికలు సమ్మెలో కొందరు మాత్రమే పాల్గొంటున్నారనీ, క్రమంగా సమ్మెనీరసించిపోతుందనీ మొదట్లో ప్రచారం చేశాయి. కాని నేడు ప్లేటు మార్చాయి ఇది జనరల్ సమ్మెగా మారుతుందనే భయాన్ని వెల్లడించుతున్నాయి. ప్రయాణీకులకు ఇబ్బంది కలుగుతూందనీ, ప్రజలు కష్టపడుతారనీ, 'మొసలి కన్నీళ్లు' కారుస్తున్నాయి. మద్రాసు మేయరు సమ్మెను మానమని కార్మికులకు అప్పీలు చేశాడు

పెట్టుబడిదారీ రాజకీయవేత్తలకు 'అందితే జుట్టు అందకపోతే కాళ్లు' పట్టుకుని కష్టజీవులను మోసపుచ్చడం అలవాటు ప్రయాణీకులు ఇబ్బంది పడుతారని కన్నీళ్లు కార్చే పత్రికలు, కాంగ్రెసు నాయకులు కార్మికుల న్యాయమైన హక్కులను వెంటనే అంగీకరించాలని ప్రభుత్వాన్ని డిమాండుచేస్తూ ముందుకు రావడం లేదు.

అంతర్జాతీయ కార్మిక సంస్థ [I L O] తీర్మానం ప్రకారం కార్మికులను వారానికి 48 గంటలు, రోజుకు 8 గంటలకు మించి పని చేయించరాదు ఇండియా ప్రభుత్వప్రతినిధులు కూడ ఆ సభల్లో పాల్గొన్నారు. ఆ తీర్మానాలను అమలు జరుపాలసిన బాధ్యత వుంది

కాని నేటికీ రైల్వేలలో కార్మికులు వారానికి 54 గంటలవరకు పనిచేయవలసి వస్తూంది. రోజుకు పది గంటలవరకు పైగాకూడ డ్రయివర్లు ఫైర్మన్ వగైరా రన్నింగుస్టాఫ్ చేత పని చేయించుతున్నారు ఇది పూర్తిగా అంతర్జాతీయ కార్మిక తీర్మానానికి విరుద్ధమైనదని వేరుగా చెప్పనక్కరలేదు.

అంతేగాక డ్రయివర్లు, ఫైర్మన్ వగైరా రన్నింగ్ స్టాఫ్ చేసేపని చాల కష్టతరమైనది డ్యూటీలో వున్నంతసేపూ నిలబడాలి. బాయిలర్ సెగ వేడిని భరించాలి. అట్టివారిని రోజుకు 8 గంటలకు మించి పనిచేయాలనడం దారుణం పైగా అడ్డూడికేటరు రన్నింగ్ స్టాఫ్ తప్పకుండా 10 గంటలు వరుసగా డ్యూటీచేయాలని నిర్ణయించడం అమానుషమైనది

రైల్వే అధికారులు, కాంగ్రెసు ప్రభుత్వం రైల్వే కార్మికులను అలాంటి దారుణ పరిస్థితులలో పనిచేయాలనడం క్షంతవ్యంకాదు రైల్వే కార్మికుల డిమాండులున్యాయమైనవి వెంటనే తీర్చవలసినవి. అలా చేయకుండా ప్రయాణీకులు ఇబ్బంది పడుతున్నారని మొసలి కన్నీళ్లు కార్చడం, పచ్చి మోసమనవలసి వస్తుంది. రైల్వే కార్మికులపై ఇతర ప్రజలను రెచ్చగొట్టాలనే కుట్ర అని నిరసించవలసి వుంది.

ప్రజలు ప్రయాణ సౌకర్యాలు లేక ఇబ్బంది పడకుండా వుండాలంటే రైల్వే కార్మికుల కోర్కెలను వెంటనే నెరవేర్చాలి కాంగ్రెసు ప్రభుత్వం అలాచేయకుండా కార్మిక నాయకులను నిర్బంధించుతూంది పోలీసులను కార్మికులపై వుసికొల్పుతూంది ఈ నిరంకుశ పద్ధతులద్వారా చైతన్యవంతులైన యస్. ఐ. రైల్వే కార్మికులను ప్రభుత్వం ఎన్నటికీ అణచలేదని హెచ్చరించుతున్నాం ప్రజలు రైల్వే కోర్కెలను బలపరచాలని కోరుతున్నాం

(తరువాయి 6వ పేజీలో)

స్మిత్ - మాలొటోవ్ లేఖలు ప్రపంచానికి అమెరికా యుద్ధోన్మాదాన్ని బయటపెట్టాయి.

సోవియటు యూనియన్‌లో అమెరికా రాయబారిగా వుంటున్న బెడెల్ స్మిత్, మార్చి 4 వ తేదీన మాలొటోవ్‌కు ఒక లేఖ వ్రాశాడు. రష్యా-అమెరికాల మధ్య అభిప్రాయ భేదాలను "చర్చించి పరిష్కరించుకోవటానికి తాము సిద్ధమని" వ్రాశాడు. అయితే ఆ లేఖలోనే తమ దురాక్రమణ చర్యలను సమర్థించుకొంటూ, సోవియటునూ, తూర్పుయూరప్ రాజ్యాలనూ, కమ్యూనిస్టు పార్టీలను నిందించాడు. ప్రస్తుతం అమెరికా అవలంబించే విదేశాంగనీతికి రష్యా ఒత్తిడీ, ప్రపంచ కమ్యూనిస్టు పంథాయే కారణమన్నాడు. కమ్యూనిస్టు "మైనారిటీలు" ఆయా దేశాల ప్రభుత్వాలను కూలద్రోసి సోవియటు క్రింద కీలుబొమ్మలుగా వుండే ప్రభుత్వాలను స్థాపించదలచడంవల్ల, తాము ఆ దేశాలను రక్షించవలసి వచ్చిందంటూ స్మిత్ సమర్థించుకొన ప్రయత్నించాడు. ఇరు దేశాలమధ్య వివాదగ్రస్తమైన విషయాలను చర్చించి ఒడంబడికకు రావడానికి తాము సిద్ధమని స్మిత్ తనలేఖను ముగించాడు.

మాలటోవ్ తన జవాబులో మార్షల్ ప్లాను అంతరార్థం యూరప్ దేశాలలో ఆర్థిక, రాజకీయ, సైనిక ప్రాబల్యంకోసం అమెరికా పాటు పడటమేనని తెలియజేశాడు తూరుపు యూరపులో రాజ్యాలు ప్రజాతంత్ర పద్ధతులపై నిర్మింప బడ్డాయనీ వాటితో తాము స్నేహంగా వుంటున్నామనీ, అందులో కమ్యూనిస్టు దురాక్రమణ లేదని మాలటోవ్ నిరూపించాడు.

పైగా గ్రీసు మొదలయిన దేశాలలో అమెరికా యెలా జోక్యం కలుగజేసుకొంటున్నదో మాలటోవ్ వేలెత్తిచూపాడు. ప్రపంచమంతటా అమెరికా ఎలా నౌకా వైమానిక సైనిక స్థావరాలను నిర్మించుతోందో సోవియటును చుట్టు ముట్టడానికి ఎలా ప్రయత్నించుతూందో, యుద్ధం చేస్తామంటూ ఎలా బెదరించుతూందో — మాలొటోవ్ పేర్కొన్నాడు. సోవియట్ - అమెరికావాణిజ్యసంధిని ఎగరగొట్టి రష్యాకు పోవలసిన ఎగుమతులను అమెరికా ఎగగొడుతూన్నదని మాలొటోవ్ బయటపెట్టాడు.

అయినప్పటికి "మన ఇరుదేశాలమధ్య వున్న విభేదాలను పరిశీలించి పరిష్కరించుకొనేందుకు మేము తయారుగా ఉన్నాము" అని మాలొటొవ్ జవాబిచ్చాడు.

అడుసు త్రొక్కనేల ? కాలు కడుగనేల ?

అమెరికా యుద్ధ సన్నాహాలతోను, యుద్ధ ప్రచారంతోను నిరాశా, నిస్పృహా, భయాలతో నిండిన ప్రపంచ ప్రజలు ఈ లేఖలకు సంతోషం వెలిబుచ్చారు. సోవియట్ - అమెరికాలమధ్య ఒడంబడికకు సంప్రదింపులద్వారా అవకాశం ఏర్పడుతుందని ఆశించారు. ప్రపంచయుద్ధం తప్పిపోతుందని ఆశించారు. కాని అమెరికా ఆ యాశలను అడియాశలుగా చేసింది.

అమెరికా అధ్యక్షపదవికి త్వరలో ఎన్నికలు రానున్నాయి. ఎన్ని రకాల వోట్లను రాబట్టాలో అన్నిరకాల రాబట్టడానికీ ట్రూమన్ తాపత్రయ పడుతున్నాడు. అందుచేతనే "తాము రాజీకి సిద్ధంగా వున్నా సోవియటే ప్రతిదానికీ ఆటంకం కల్పించుతూంది" అని యుద్ధభయ కంపితులయిన తనదేశ ప్రజలలో ప్రచారము చేయడానికి స్మిత్‌చే ఈ లేఖ వ్రాయించాడు. కాని ఫలితం మరొక రకంగా జరిగింది

మాలొటోవ్ సంప్రదింపులకు సంసిద్ధతను తెలియజేయడమే గాకుండా, అమెరికా దురాక్రమణతత్వాన్ని బయట పెట్టాడు.

దానితో "స్మిత్‌ను మాలొటావ్ బోల్తా కొట్టించాడు" అంటూ అమెరికా పత్రికలు గోలపెట్టాయి. అమెరికా యుద్ధోన్మాదులు స్మిత్‌పైన ఆగ్రహం వెలిబుచ్చడమేగాక, రష్యాను సంతృప్తిపరచడానికి ట్రూమన్ సిద్ధపడుతున్నాడని అతనిని బెదరించాయి.

"ఈ లేఖలను అసలు ప్రకటించదలచుకోలేదు. అనవసరంగా రష్యాబయటపెట్టింది" అంటూ స్మిత్ గోలచేశాడు. ఫ్రాన్సుకు పరుగెత్తి "పెలవుపై" కాలం గడుపుతున్నాడు. ప్రెసిడెంటు ట్రూమన్ హడావిడిగా "అమెరికా విధానంలో మార్పులేదని" ప్రకటించవలసి వచ్చింది. చివరకు మార్షల్, అమెరికా - సోవియటులమధ్య సంప్రదింపులకిపుడు అవకాశం లేదని తొంటిచేయి చూపెట్టాడు. అడుసు త్రొక్కి కాలు కడుగుకొన్న పని అయింది అమెరికా పని.

వాలెస్-స్టాలిన్ లేఖలు

అమెరికా - సోవియటులమధ్య శాంతిని కోరుతూ హెన్రీ వాలెస్ (అమెరికా అధ్యక్ష పదవికి మూడవపార్టీ అభ్యర్థి) స్టాలిన్‌కు ఒక బహిరంగ లేఖ వ్రాశాడు. అందులో ఇరుదేశాలమధ్య శాంతికి కొన్ని సూచనలు చేశాడు.

స్టాలిన్ ఇందుకు జవాబుచెబుతూ "ఇటీవలి కాలంలో వాలెస్ లేఖ అత్యంత ప్రాముఖ్యమైన రాజకీయపత్రం" అంటూ ప్రశంసించాడు. లక్షలాది ప్రజాసామాన్యం శాంతిని వాంఛిస్తున్నదనీ, వాలెస్ లేఖ దానికి ప్రతిబింబమనీ స్టాలిన్ అన్నాడు. వాలెస్ లేఖను ప్రాతిపదికగా తీసుకొని అమెరికాతో సంప్రదింపులు సాగించడానికి స్టాలిన్ తన సంసిద్ధత చూపాడు. "అమెరికా-రష్యాలలో విభిన్నమైన ఆర్థిక విధానాలున్నా, విభిన్నమైన సిద్ధాంతాలున్నా, సహకారానికి అవకాశం ఉన్నది. అంతేగాదు ప్రపంచశాంతికోసం ఆలాంటి సహకారం నిస్సందేహంగా అవసరం"— అని స్టాలిన్ తెలియజేశాడు.

వాలెస్‌కు స్టాలిన్ వ్రాసిన లేఖ "ఉత్సాహకరం"గా ఉందంటూ అంగీకరించుతూనే, అమెరికా ప్రభుత్వం స్టాలిన్ సూచనలను త్రోసిపుచ్చింది. ఇందుకు అది చూపినవన్నీ కుంటిసాకులే. స్టాలిన్ తన లేఖలో ఉదహరించిన అంశాలు రష్యా-అమెరికాలకు మాత్రమే సంబంధించినవి కావట. ఇతర దేశాలకుకూడ సంబంధించినవి. మిత్రరాజ్యసమితి మంత్రుల కౌన్సిల్ వె... లను రెండేళ్లగా చర్చి... సోవియటు ఆటంకంగ... లేదట. ఉదాహరణకి విషయంపై సోవియటు మూలంగా ఒడంబడిక అందుచే సంప్రతింపులు రికా ప్రభుత్వ ప్రకటన జవాబు చెప్పింది.

ప్రపంచ

రూజ్వెల్టు కాలంలో రికా, రష్యాలమధ్య స్యలపై సంప్రతింపులు కుదిరిపుడు, ఇపుడు కారణం ఏమిటి ? ర విడిచి అమెరికా దురా పూనుకొనడమేనని ప

స్మిత్ - మాలొ

రష్యా

మన ప్రథమ

మార్షల్ ప్రకటనపై హెన్రీవాలెస్ ఇలా అ

"రష్యాతో శాంతి కోవడం అమెరికా మార్షల్ సమాధానం వుంది...ఇది దాదాపు కొనసాగించడమే. కా అవసరం. ప్రపంచంల ప్రజలకే ఎక్కువకాం జీవితస్థాయి తగ్గిపోతు ప్రజాతంత్ర సూత్రాల పోతూవున్నాయి.

బుద్ధిహీనులూ, అధికల పరులూ మనదేశాన్ని ధంలో ముంచుతున్నా

ప్రగతి

ఏ దేశాంగ
ద్ధమైనవి ఈ సమస్య
స్తుంచుతూ వచ్చినా,
పరిష్కారం కుదర
" "అటామిక్ కమిషన్"
క్రిస్ దేశాల
దరలేదని
భంలేదనీ అమె,
ప్రియజేసింది
బ్రిటన్, అమె
అనేక ముఖ్యసమ
జరిగి సమాధానాలు
కుదరకపోవడానికి
సోవియట్ ప్రధాను
కమణ విధానాని
సోవియటు దాని

శాంతికి భంగకారులెవ్వరు?

రష్యా - అమెరికాలమధ్య వివాదగ్రస్తమైన 11 అంశాలను వాలెస్ తన లేఖలో పేర్కొని, వాటిపై సంప్రతింపులు సాగించాలని కోరాడు ఈ అంశాలను వివరించుతూ పరిష్కారం కుదరకపోవడానికి సోవియటే కారణమని అమెరికా నిందించింది. ఇందుకు సోవియట్ అమెరికాదే బాధ్యత యని నిరూపించింది ఈ అంశాలను క్లుప్తంగా పరిశీలించినే శాంతికి భంగకారులెవ్వరో బోధపడుతుంది

ఆటంబాంబులు

ఆయుధాలు - యుద్ధసన్నాహం

1946 డిసెంబరులో మిత్రరాజ్యసమితి జనరల్ అసెంబ్లీలో ఆయుధాలను పరిమితం చేయాలని తీర్మానించింది కాని దీనిని అమెరికా తృణీకరించింది యుద్ధ

లేఖలు

శాంతి

రష్యాను
వ్యాఖ్యానించుత
న్నాడు:

ఒడంబడిక చేసు
పటిక తత్వం...
సంతృప్తికరంగా
కొత్త యుద్ధాన్ని
షనకిప్పుడు శాంతి
ల్లా అమెరికా
అవసరం. మన
మన ప్రధాన
మన్ను గొట్టుకొని
స్వతంత్రహితులు,
కర్షకుల స్వార్థ
లాలం సంతో

స్థావరాలు, యుద్ధ పరికరాలు పెంపొందించుతూనే వుంది. ఒకవైపు రష్యాలో సైనికులను ఇండ్లకు పంపుతూంటే, అమెరికా నిర్బంధ మిలిటరీ ట్రైనింగ్, సైనిక సమీకరణ-శాంతికాలంలో-ప్రకటించింది.

ఇక ఆటంబాంబుల విషయం గత రెండేళ్లుగా ఆటంబాంబులను మారణ పరికరాలను నిషేధించవలసిందిగా సోవియటు కోరుతూ వచ్చింది. కాని ఇందుకు అమెరికా అంగీకరించలేదు పైగా తమ ఆటం బాంబులను అలాగే వుంచి "ఇతర దేశాల్లో ఆటం పరిశోధనలను పరిశీలించే హక్కు, వాటిని నిషేధించే హక్కు" కావాలని అమెరికా కోరుతూంది ఈ విషయంలో "వీటో" ప్రయోగ అధికారంకూడ రష్యా వదులుకోవాలంటూ అమెరికా వాదన

చివరకు అమెరికా ఇటీవలనే మిత్ర రాజ్యసమితి "అటామిక్ కమిషన్"ను రద్దుచేసింది తన ఆటం ఆయుధ ప్రయోగ పరిశోధనలు సంతృప్తికరంగా ఉన్నాయంటూ అమెరికా ఇతర దేశాలను బెదరించుతూంది

జర్మనీ - జపాను శాంతి ఒడంబడికలు

జర్మనీ, జపాన్ మొదలగు మాజీ శత్రుదేశాల విషయంలో అమెరికా పూర్వపు ఒడంబడికలన్నీ బుట్టదాఖలు చేసింది. ఆ దేశాలలో ఫాసిస్టుశక్తులను రూపుమాపడానికి బదులు వాటిని బలపరుస్తూ, సోవియటు-వ్యతిరేక కేంద్రాలుగా వీటిని ప్రయత్నిస్తూంది ఉదాహరణకు జర్మనీని తీసుకుందాం.

జర్మనీలో ఫాసిస్టు శక్తులను నిర్మూలించి, యుద్ధానికి తోడ్పడు భారీపరిశ్రమలను నిర్మూలించి, ప్రజాతంత్ర పద్ధతులు ప్రవేశపెట్టి ఐక్యజర్మనీ ప్రభుత్వాన్ని స్థాపించాలని సోవియటు ప్రయత్నించుతోంది కాని అమెరికా, బ్రిటిష్-అమెరికన్-ఫ్రెంచి ఆక్రమిత జర్మన్‌మండలాలలో మాజీ ఫాసిస్టులను బలపరచుతూంది ఈమండలాలనుపశ్చిమ యూరప్ కూటమిలో కల్పి సోవియటు పైకి ఉసికొల్ప జూస్తూంది. అందుకు జర్మనీని విభజింప జూస్తూంది.

పోట్స్‌డాం నిర్ణయాల ననుసరించి జపాను ఒడంబడికను అగ్రరాజ్యవిదేశాంగ మంత్రులు చేసుకోవాలని సోవియటు కోరుతూంది తమకు మెజారిటీకోసం 'అమెరికా' దేశాలకు జపానుతో ఒడంబడిక చేసుకొనే హక్కు కావాలనికోరుతూంది ఇంతేగాక జపానులోని దురాక్రమణదారులను ప్రోత్సహించుతూ జపానుయొక్క యుద్ధానికి తయారయ్యే ఆర్థిక సైనిక బలాన్ని పెంచుతూంది అమెరికా.

చైనా, కొరియా, గ్రీస్

చైనా, కొరియా, గ్రీసులలో రక్తప్రవంతులు ప్రవహించడానికి అమెరికాదే బాధ్యత. చైనానుండి సోవియటు సేనలు వెళ్ళిపోయినా, అమెరికా సైన్యాలింకా వున్నాయి. చైనాలో అంతర్యుద్ధానికి అమెరికా తనసేవలు, సలహాదార్లు పంపుటే గాక, అది లక్షలాది డాలర్లను క్రుమ్మరించుతూంది.

కొరియాలో రష్యాసేనలు ఉపసంహరించ సిద్ధంగావున్నా, అమెరికా అందుకు సిద్ధంగాలేదు పైగా దక్షిణ కొరియాలో అభివృద్ధి నిరోధక ప్రభుత్వాన్నొకటి నెలకొల్పింది ఉత్తర కొరియాలో సోవియటు భూమిపంపకం మొదలగు సంస్కరణలు గావించితే, దక్షిణ కొరియాలో జపాను అనుకూల జమీందారులు భూస్వాములు, పెట్టుబడిదారులకు అమెరికా ప్రోత్సాహమిచ్చింది ఇచట కార్మికులను, ప్రజాతంత్ర వాదులను అమెరికా సైన్యాలు అణచి వేస్తున్నాయి

గ్రీసులో అమెరికా జోక్యఫలితంగా, ఫాసిస్టులను దునుమాడిన వేలాదివీరులు ఈనాడు గ్రీకు ఫాసిస్టుప్రభుత్వంచేతిలో హతమారిపోతున్నారు. గ్రీసులో అమెరికా జోక్యం కల్గించుకొన్న సంవత్సరం లోపల 10 వేలమందికి పైగా దేశభక్తులు ఉరితీయబడ్డారు

ఇటీవల ఇటలీలో లక్షలాది డాలర్లు గ్రుమ్మరించి, సైన్యాలు, నౌకలు, దింపి ఎన్నికలలో జోక్యం కలిగించుకొని, అమెరికా అక్కడ అభివృద్ధినిరోధక పక్షాలకు తోడ్పడింది.

సైనిక స్థావరాలు

యుద్ధం ముగిసిపోయింది మిత్రరాజ్య సమితి ఏర్పడింది అయినా మిత్రరాజ్య సమితిద్వారా వివాదాలను పరిష్కరించక దానిని తన కీలుబొమ్మగా చేసుకొని సోవియట్‌పై తన నిర్ణయాలను రుద్దాలని అమెరికా చూస్తోంది ఇందుకు సోవియట్ ప్రతిఘటించుతోంది

అమెరికాకు వేలాదిమైళ్ళ దూరప్రదేశాలలో సైతం, అది తన సైనిక స్థావరాలను నిర్మించుకూంది ఆర్కిటిక్, అంటార్కిటిక్, పెనామా, పసిఫిక్ సముద్రాల్లో అలాస్కా, ఆజోర్స్, ట్రీస్టిల్లోను, టర్కీ, గ్రీన్‌లాండ్, ఐస్‌లాండ్, స్పెయిన్, చైనాలలోనూ వందలాది సైనిక స్థావరాలను అమెరికా నిర్మించి సోవియటుచుట్టూ వలయం పన్నుతూంది.

వర్తక - వాణిజ్యాలు

అమెరికా, సోవియటుతో చేసుకొన్న

(తరువాయి 8 వ పేజీలో)

(8వ పేజీ తరువాయి)

వెల్లూరు డిటెన్యూల నిరాహార దీక్ష

మే 28 నుండి రాయవేలూరు జైలులలో నిర్బంధింపబడియున్న డిటెన్యూలు తమ కోర్కెలను ప్రభుత్వం తీర్చ తిరస్కరించుట చేత నిరాహారవ్రతం ప్రారంభించారని ఇంగ్లీషు వార్తాపత్రికలలో మామూలులా ప్రకటింపబడింది. ఇప్పటికి వారంరోజులనుండి డిటెన్యూలు నిరహారదీక్ష బూనినా ప్రభుత్వం జైలులోని పరిస్థితులను వివరిస్తూ ఒక్క ప్రకటనైనా చేసి పోవాన పోలేదు. ఈ వైఖరే రాజకీయ ఖైదీలమీద ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని, ద్వేషాన్ని వెల్లడిజేస్తుంది.

ఆనేకమంది ప్రజానాయకులను ఎట్టికేసు, విచారణలేక ప్రభుత్వం నిర్బంధించింది. పైగా వారి కనీసకోర్కెలను తిరస్కరించింది. వారి సంతానపోషణకు అలవెన్సులు యివ్వటంలేదు ఇది తమ రాజకీయ ప్రత్యర్థుల యెడ నేటి ప్రభుత్వ ద్వేషదృష్టిని మాత్రం స్పష్టంజేస్తుంది. వెల్లూరుజైలు డిటెన్యూల కోర్కెలేమిటో – ప్రభుత్వం వారికి నేను కల్గించిన వసతులేమిటో ప్రకటించాలని, నిర్బంధితుల న్యాయమైన కోర్కెలను ప్రభుత్వం తక్షణం అంగీకరించాలని ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాం.

నేడు వెల్లూరుజైలులో ప్రజా ఉద్యమాలలో సర్వత్యాగాలు జేసిన ప్రజానాయకులు నిర్బంధింపబడియున్నారు. వారి జీవితాలు ప్రజలకు ప్రాణసమానమయినవి. వారికి కనీససౌకర్యములు కల్గించ ప్రభుత్వం తిరస్కరించుటచే వేరు గత్యంతరంలేక నిరాహార దీక్షకు దిగారు. వారి కోర్కెలను బలపర్చి, వారి హక్కులను గుర్తించునట్లు జేయవలసిన కర్తవ్యం రాష్ట్రప్రజలది తమ రాజకీయ ప్రత్యర్థులను ద్వేషంతో, కక్షాదృష్టితో జూచు నేటి ప్రభుత్వవిధానమును నిరసించవలసిన కర్తవ్యం ప్రతి కాంగ్రెసువాదిపైన నుంది. స్వాతంత్ర్యాభిలాషులు, ప్రజాతంత్రవాదులు తమ రాజకీయాలను పాటించక యీ నిర్బంధితుల కోర్కెలను బలపర్చవలసి యుంది. రాష్ట్రంలోని పత్రికలుగూడ ఈ డిటెన్యూల కోర్కెలను బలపర్చి ఈ ఉద్యమానికి తోడ్పాటు నిచ్చి ప్రభుత్వంపై వత్తిడితే విజ్ఞప్తిచేస్తున్నాం

త్రాసి - జ్యోతి

అయ్యదేవర వారి దేశభక్తి

జగ్గయ్యపేట, మే 30

సరిహద్దు రక్షణ పేరుతో గూర్ఖాలను సైతం జగ్గయ్యపేట దగ్గర దింపుతోంది ప్రభుత్వం. వారు ప్రజారక్షణ వొదిలి భక్షణ సాగిస్తున్నారు. శ్రీ అయ్యదేవర వారు ప్రత్యేకించి అపాయకారులని ఎంచాము– చాలా తక్కువ సంఖ్య అని 85 మంది పేర్లను పెద్దచిన్నా అన్నీ కలిపి పోలీసులకిచ్చి వేట ప్రారంభోత్సవం చేసి తమ 'దేశభక్తి'ని ప్రకటించుకున్నారు. అప్పుడే డాక్టరు సరవయ్య గారిని ఆయన సోదరుడు కమ్యూనిస్టు అనే నెపంతో అరెస్టు చేశారు. గుంటూరులో చదువుకుంటున్న కె. వెంకటేశ్వరరావు ఆర్. సత్యం, కె. యస్. రామమూర్తి గార్లను అరెస్టు చేశారు. పట్నమంతా పోలీసులు "కాలుస్తే మీకు ఎవరుదిక్కు?" అంటూ స్వైరవిహారం చేస్తున్నారు. పట్టణ యువజన సంఘకార్యదర్శి కె. పిచ్చయ్యగారిని నవయుగ ఏజంటు కె. సాంబయ్యగారిని అరెస్టు చేశారు. కె. పిచ్చయ్యగారిని జైలులో విపరీతంగా కొట్టినట్లు తెలుస్తోంది. ఇంకా అరెస్టులు జరుగుతూనే ఉన్నాయి.

మైలవరం, వెల్వడం, గణపవరం, కోడూరు, గ్రామాలపై పోలీసు దాడులు

31 మంది అరెస్టు

మైలవరం, మే 20

బెజవాడ తాలూకా, మైలవరం, గణపవరం, వెల్వడం, కోడూరు, గ్రామాలను 600 మంది రిజర్వుపోలీసు, సులబారుపోలీసు, బెజవాడ డి.యస్.పి, తాలూకాసర్కిల్, శ్రీరామచంద్రమూర్తి, రామకృష్ణారావు సి. ఐ. డి. పోలీసు, ఇద్దరు ఆంగ్లో ఇండియన్ సార్జంట్సు నాయకత్వాన 16-5-48 తెల్లవారు ఝామున చుట్టుముట్టారు. కోడూరు, గణపవరం గ్రామాల్లో ప్రతి ఇల్లూ సోదా చేశారు. హంటరుతోను, లాఠీలతోను గ్రామ ప్రజానీకాన్ని కొట్టారు. బూతులు తిట్టారు. కమ్యూనిస్టులను బూతులుతిట్టి పాటలుపాడించారు. ఎర్రజండాలు తగులబెట్టారు.

విద్యార్థులు, రైతులు 31 మంది అరెస్టు అయ్యారు.

కైకలూరుతాలూకాలో అరెస్టులు, సోదాలు

కైకలూరు, మే 27

కైకలూరుతాలూకా ములకలపల్లి, బొమ్మినంపాడు గ్రామములలో కైకలూరు సబ్ ఇన్‌స్పెక్టరుతో వచ్చి 10 మంది పోలీసులు 26 తేదీన సోదాలు చేశారు.

ములకలపల్లిలో స్థానిక కమ్యూనిస్టుపార్టీ నాయకులు కోనే సాంబశివరావుగారి యిల్లు సోదా చేశారు, ఏమియు దొరకలేదు. పొలములో ఆకుమళ్ళవద్ద కాపలా యున్నటువంటి వల్లభనేని వెంకటేశ్వరరావుగారిని అరెస్టు చేసి తరువాత వదలివేశారు. బొమ్మినంపాడులో పోతరాజు నారాయణరావుగారిని అరెస్టుచేసి ప్రస్తుతం కైకలూరు సబ్‌జైలులో వుంచారు.

యీ అరెస్టులు సోదాలు బొమ్మినంపాడు భూస్వాముల ప్రోత్సాహముతో 30 బస్తాల కట్టుబడికోరకు పాలేళ్లు సాగించే ఆందోళన సందర్భములో జరిగాయని ప్రతీతిగా చెప్పుకుంటున్నారు.

నైజాం ప్రజా పోరాటాన్ని బలపర్చాలి

కొప్పోలు, మే 19

కొప్పోలు గ్రామ కమ్యూనిస్టు పార్టీ ప్రథమ మహాసభ మే నెల తే 12 న కొప్పోలులో జరిగెను. ప్రతినిధుల సభలో ప్రస్తుత రాజకీయ పరిస్థితులపై చర్చలు జరిగి ఈదిగువ తీర్మానములు చేయబడెను.

నైజాం రాక్షసులకు వ్యతిరేకంగా పోరాడుచున్న ప్రజలను యీసభవారు అభినందించుచున్నారు.

మహాసభ రాత్రి 10 గంటలకు 'ప్రజాశక్తి నగర్'లో ప్రారంభమయ్యెను.

వీరకంకణము (డ్రామా) శేద్రా (బుర్రకథ) బాలసంఘ పిల్లల నృత్యగానాలతో సభ దిగ్విజయముగా అంత్యమయ్యెను.

"మహాత్ముని ఆత్మ కంపిస్తోంది"

కమ్యూనిస్టునాయకుని దుర్మరణాన్నిగూర్చి మలబార్ పత్రికల ఖండన

మలబారు కమ్యూనిస్టు శ్రీ మొయ్యారత్ శంకరన్ అరెస్టుఅయిన మరునాడే కన్ననూరు సెంట్రల్ జైలులో హఠాత్తుగా చనిపోయాడు. శాంతిరక్షణకోసం పోలీసులు యీ దారుణకృత్యం చేశారు. ఈ సంఘటన మలబారులో కలవరం కలిగించింది. మద్రాసు ప్రభుత్వాన్ని బలపరిచే పత్రికలుకూడా యీ దురన్యాయాన్ని గురించి ఎలా వ్రాశాయో చూడండి:

"జయకేరళమ్" అనే వారపత్రిక ఇలా వ్రాసింది.

"కాంగ్రెసులో వుండి దేశసేవ చేస్తూ ప్రసిద్ధిపొంది, తర్వాత కమ్యూనిస్టుపార్టీ సభ్యుడైన శ్రీ మొయ్యారత్ శంకరన్‌ను ఎదక్కాడ్‌లో మే 18 వ తేదీన అరెస్టు చేశారు. మరునాడే, దారుణమైన గాయాలతో అయన కన్ననూరు సెంట్రల్ జైలులో మరణించాడు. అరెస్టు సమయంలో అతనకేమీ గాయాలు లేవు. ఆయన బంధువులు శవాన్ని తమకిమ్మని డిమాండ్ చేసినప్పటికీ, జైలు అధికారులు నిరాకరించి వాళ్లే శవాన్ని పూడ్చేశారు.

"కొన్ని సంవత్సరాలనుంచీ అతను రాజకీయాలనుంచి విరమించుకొని, వృద్ధురాలైన తన తల్లి సంరక్షణ చూచుకుంటున్నాడు. ఏదో ఇంటిపనిమీద ఎక్కడికో వెళుతున్నప్పుడు అతన్ని పోలీసులు అరెస్టు చేశారు.

"ఈ వార్త మమ్మల్ని ఆశ్చర్యచకితుల్ని చేస్తున్నది. అతన్ని తీవ్రంగా దెబ్బలు కొట్టడం వల్ల చనిపోయాడని అనుమానించవలసి వస్తున్నది.

"ఇలాంటి సంఘటనల తర్వాత మనం మన నాయకుల్ని, మనల్ని ప్రశ్నించుకోవాలి. ఖైదీలనుండి వార్తలను సక్రమ పద్ధతిలో రాబట్టలేకపోతే, వారినీవిధంగా హింసించటం న్యాయమౌతుందా? మన రాజకీయ వ్యతిరేకులు ఎంత పనికిరానివాళ్ళయినా వారిని వన్య మృగాలమాదిరి వేటాడటం తగని పని. ఇలాంటి సంఘటనలతో మహాత్ముని ఆత్మ కంపిస్తుంది"

..."ఈ సంఘటననుగూర్చి వెంటనే నిష్పక్ష విచారణ జరపమనీ, అపరాధుల్ని తీవ్రంగా శిక్షించమనీ ప్రభుత్వాన్ని కోరుతున్నాం."

అంతేకాదు. ప్రసిద్ధ కాంగ్రెస్ దినపత్రిక మే 18 వ తేదీన సంపాదకీయంలో ప్రభుత్వ చర్యను ఖండిస్తూ యిలా వ్రాసింది.

"ఒకవేళ శంకరన్ అరెస్టయినప్పుడే గాయాలున్నాయనుకుంటే, జైలు హాస్పిటల్లో మరునాడు చనిపోవడమేమిటి? బంధువులకు చెప్పకముందే శవాన్నెందుకు పూడ్చి వెయ్యవలసివచ్చింది? యీ సంఘటనవల్ల ప్రజలలో సహజంగా కలిగే సందేహాలు తీర్చటానికి వెంటనే సమగ్ర విచారణ జరిపించి, అధికారప్రకటన చెయ్యాలి. అపరాధుల్ని తీవ్రంగా శిక్షిస్తేనే ఇకముందైనా ఈ దారుణాలు జరగకుండా వుంటాయి. కమ్యూనిస్టుల చర్యలు గర్హనీయమైనవి. కాని, శంకరన్ కమ్యూనిస్టు అయినంత మాత్రాన ప్రభుత్వం బాధ్యత ఏమాత్రం తగ్గిపోదు. ప్రజాసేవకోసం అతననేక త్యాగాలు చేశాడు, అనేక బాధలకు గురియైనాడు. అతను కమ్యూనిస్టుగా మారినంత మాత్రాన ప్రజలతని త్యాగాన్నెన్నడూ మరిచిపోలేరు. ఆయన వ్యతిరేకులు కూడా ఆయన్ని గౌరవిస్తారు. ఆయన మరణాన్ని గురించిన వాస్తవం తెలుసుకునేవరకూ వారికి తృప్తివుండదు."

అరెస్టు వార్తలు

కమ్యూనిస్టుపార్టీ ఆంధ్రకమిటీ సభ్యులు, రైతునాయకులు అగు మాక్కాయల నాగభూషణంగారిని బుద్ధవరం శివార్లలో సరిహద్దు రక్షణ పేరిట వచ్చిన సైనికులు పట్టుకుని పోలీసులకు అప్పచెప్పితే రాజమండ్రి జైలుకు డిటెన్యూగా పంపినట్లు తెలుస్తోంది. వారితోపాటు బుద్ధవరం ప్రాంత రైతులను 10 మందిదాక అరెస్టుచేసి గన్నవరం సబ్ జైలులో ఉంచినట్లు తెలుస్తోంది, 1—6—48

♦ ♦ ♦

జిల్లా ప్రజానాట్యమండలి సభ్యులు వల్లభ నరసింహారావుగారిని తిరువూరునుంచి వస్తూండగా అరెస్టుచేసి బెజవాడ సబ్ జైలులో ఉంచారు. 28—5—48

♦ ♦ ♦

కృష్ణాజిల్లా రైతునాయకులు ప్రఖ్యాత కమ్యూనిస్టులు అయిన శ్రీ అనుమర్లపూడి సీతారామారావుగారిని అరెస్టుచేసి రాజమండ్రి డిటెన్యూగా పంపారు. 25—5—48

♦ ♦ ♦

కాకినాడలో కార్మిక నాయకుడు సి. కె. రావుగారిని అరెస్టుచేసి డిటెన్యూగా పంపినట్లు తెలుస్తోంది. 1—6—48

♦ ♦ ♦

విజయనగరంలో, చిట్టివలస కార్మికనాయకులు జె. వి. కె. వల్లభరావుగారిని అరెస్టుచేసి బళ్ళారికి డిటెన్యూగా పంపినట్లు తెలుస్తోంది. 1—6—47

నిజాం కార్మికనాయకుని హత్య

సింగరేణి కాలరీస్ కార్మికసంఘ అధ్యక్షులు శ్రీ దేవూరి శేషగిరిరావుగారిని నిజాం పోలీసులు కాల్చి చంపారని తెలుస్తోంది.

స్వచ్ఛంద సేవకుల పేరిట తిరుగుతున్న ప్రజాద్రోహులు ఈ కార్మికనాయకుని పట్టుకొని నిజాంపోలీసులకు అప్పగిస్తే ఆఫాసిస్టులు కాల్చి చంపారని తెలుస్తోంది.

(6, 7 వ పేజీతరువాయి)

వర్తక ఒడంబడిక షరతులను పూర్తిచేయడం లేదు

ఇక యుద్ధమువల్ల దెబ్బతిన్న దేశాలకు సహాయ విషయంలో, మిత్రరాజ్యసమితి అనుబంధశాఖలద్వారా గాక అమెరికా ఒక్కటే ఆ "సహాయానికి" పూనుకొంటూంది ఫాసిజంను ఓడించుటలో అనేక త్యాగాలకు నష్టాలకు గురియైన ప్రజాతంత్రాలకుగాదు ఈ సహాయం పోతున్నది పైగా, యూరపియన్ రాజ్యాలు, తమ రాజకీయ ఆర్థిక సైనికవ్రతులకు లోబడితేనే ఆ సహాయం లభించుతూంది. అందుచేతనే మార్షల్ ప్లానును ప్రజాతంత్రశక్తులు వ్యతిరేకించుతున్నాయి

పౌరహక్కులు

గ్రీసు, ఇరాన్, స్పెయిన్ మొదలగు దేశాలలో ఫాసిస్టు ప్రభుత్వాలను నెలకొల్పి రక్షించడానికి అమెరికా పూనుకొంది ఇంతే గాక అమెరికాలోనే పౌరహక్కులు భగ్నమయ్యాయి కమ్యూనిస్టులపై నిర్బంధాలు, నిషేధ ప్రయత్నం కార్మిక వ్యతిరేక చట్టాలు, నీగ్రోలపై హింసలు మిలటరీ సన్నాహాలు— అమెరికా ఫాసిస్టు పంథాన నడుస్తోంది. ఈ పరిస్థితులకు కారణం ఎవరు? హెన్రీ వాలెస్ అన్నట్లు "అమెరికాలోని బాధ్యతా రహితులూ, బుద్ధిహీనులూ, ఆర్థిక లాభాపేక్షగల స్వార్థపరులూ" అయిన గుత్తవ్యాపారులే

సోవియటు స్నేహానికి చేయిచాచింది అమెరికా నిరాకరించింది అందుకు ఫలితం హిట్లర్ ముసోలినీలలాగానే అదిఅనుభవించక తప్పదు

ఆఫీసు మార్పు

ఉత్తర ప్రత్యుత్తరాలు, M O లు ఈ క్రింద చిరునామాకు పంపాలి బెజవాడ బ్రాంచి ఆఫీసు ఇప్పుడు లేదని గమనించగోరుతాం

నవయుగ,
బ్రాడీపేట,
గుంటూరు

నవయుగ 12 పేజీలే ఎందుకు ముద్రించాం?

పత్రిక మీ చేతికందగానే - యీ సంచిక 12 పేజీలతో మాత్రం ప్రకటింపబడటం మీ దృష్టిని ముందు ఆకర్షించుతుందని మాకు తెలుసు మీ ఏజంటును "ఏం? 12 పేజీలే. యీదఫా?" అని అడుగుతారు మరికొందరు "ఇకనుంచి 24 పేజీలు వేస్తాం మీరేమంటారని మమ్ము అభిప్రాయాలడిగి - ఉన్న 16 పేజీలలోను అసలు కోతబెట్టారు?" అని ఆగ్రహంగా ప్రశ్నలు కురిపిస్తారు

సంపాదకవర్గానికి యీ ప్రశ్నలకు జవాబును చెప్పవలసిన బాధ్యత వుంది 'నవయుగ' ఆర్థిక పరిస్థితినిగూర్చి ఏజంట్లకు తెలియజేస్తూనే యున్నాం. పాఠకులకుగూడ వీలయినప్పుడు తెలియజెప్పుచున్నాం నేడు పత్రిక ఆర్థిక సౌష్టవమును గాంచుటా లేక మూసివేయుటా? అన్న సమస్యను ఎదుర్కొంది

ఒక ఏజన్సీనుండి 7 పత్రికలు పంపమని ఆఫీసుకు జాబు వచ్చింది. కాని పోస్టలు బిళ్ళలకు డబ్బులు లేక మూడు రోజులు కాలయాపన జేశాం. ప్రతి దమ్మిడీ అప్పు యిచ్చే స్నేహితులనుండి వీలయినన్ని అప్పులు తెచ్చి యింతవరదాకా ఏజన్సీ బాకీలు సక్రమంగా రాకపోతున్నా పత్రిక ముద్రిస్తూ వచ్చాం కాని నేడాయిక దమ్మిడీ అప్పు పుట్టే స్థితిలేదు సుంక యిక తలకు మించిన అప్పులు చేయదలచను లేదు

ఏజన్సీలనుండి రు॥ 1900 బాకీలు రావలసి వున్నాయి. ఏజన్సీలు పత్రికలు అమ్మికూడా సకాలంలో డబ్బు పంపక పోవుట చేత మేం అప్పుల పాలవుటమే గాక - ఉపవాస వ్రతాలు ప్రారంభించాం పైపెచ్చు యీ మూడు సంచికల ముద్రణలో సంచికకు 500 కాపీలు చొప్పున తగ్గించి ముద్రిస్తున్నాం. ఏజన్సీలలో మరీబాకీలు పేరుకొన్న వారికి సంచికలు ఆపక తప్పుటలేదు కరువులో అధిక మాసమన్నట్లు ఏప్రిల్ నెల రెండవ సంచిక సగం ముద్రించిన పిమ్మట ప్రజాశక్తి ప్రెస్ లో సీలు వేయబడినది దీని మూలముగా రు 600 నష్టం

ఈ పరిస్థితులలో జూన్ సంచికను ప్రకటించుట లేదని కొన్ని ఏజన్సీలకు జాబులు కూడా వ్రాశాం కాని పరిస్థితి మరల ఆలోచించి సంపాదకవర్గం రాష్ట్రీ ఉద్యమానికి నిర్వహించిన బాధ్యత గుర్తుకొచ్చింది ప్రభుత్వనిర్బంధ విధానంలో యీ ఉద్యమాన్ని అణచ నెంచుతోందని, యీ సమయంలో ప్రకటన ఆపుట నిర్బంధ విధానం ముందు ఓటమిని అంగీకరించుటమేనని తలంచాం పాఠక లోకానికి, ఏజంట్లకు యీ పరిస్థితులు తెలియజెప్పితే ఆర్థికంగా పాఠకులు విరాళాలు పంపి తోడ్పడుతారని, ఏజంట్లు బాకీలు వెంటనే తీర్చుతారని విశ్వసించి 16 పేజీలు ముద్రించుస్థితిలేక 12 పేజీలు మాత్రమే ప్రకటించాం.

ఈ సంచిక చేతికందగానే ప్రతి ఏజంటు తన బాకీ తీర్చుతాడని, పాఠకులు విరాళాలు పంపుతారని ఆశిస్తాం. ఏజంట్లు బాకీలు **వెంటనే చెల్లించనిది వచ్చే సంచిక లేదు బాకీలు, విరాళాలు కొద్దిగా మాత్రమే ఆఫీసుజేరిన తిరిగి 8 పేజీల సంచికే!** నేటి నవయుగ ఆర్థిక పరిస్థితిలో యీ మార్గంతప్ప వేరుమార్గంగోచరించటంలేదు

పత్రికకు పూర్వం 1200 వరకు చందాలు వుండేవి ఇప్పుడు 500 కు దిగజారినవి ఉద్యమ కార్యకర్తలు తిరిగి జేర్పించిన పాపాన పోలేదు కార్యకర్తల శ్రద్ధపత్రికమీద రోజురోజుకు సన్నగిల్లుతుంది ఏజంట్లు బాకీలు చెల్లించుచున్నదీ లేనిదీ జమాయిషీ శూన్యమవుతూంది. కార్యకర్తలు నిద్రనుండి మేల్కొని పత్రికారక్షణకు కృషి జేస్తారని తలంచుతాం. చొరవతో చందాలు, విరాళాలు వసూలుజేయ గోర్తాం

విరాళాలు, చందాలు పంపటం - బాకీలు తీర్చటం మీవంతు నిరంతరంగా పత్రికను ప్రకటించటం మావంతు. మధ్య 3 రోజులూ కటికి ఉపవాసాలుజేసిగూడ యీ 12 పేజీల సంచికను మీకు సమర్పిస్తున్నాం మరి మీ కర్తవ్యం నిర్వర్తించి 24 పేజీల సంచికను ఎగరు జూడరూ?

ఇట్లు,
— సంపాదకవర్గం

(1 వ పేజీ తరువాయి)

బందిపోటని, ప్రజాద్రోహి మెహిలోవిచ్ ని ప్రజానాయకుడని ప్రచారంచేసింది ఈ ప్రభుత్వ సంస్థే. ఇలాంటి అసత్యప్రచారాలెన్నో చేసింది. ఆ సంస్థ "కమ్యూనిస్టులు రజాకార్లతో, నైజాంతో కలిశారని మే 7 న ఢిల్లీ నుంచి వార్త పంపితే పత్రికలన్నీ తాటికాయంత అక్షరాలతో మొదటిపేజీలో వేశాయి. ఆ సంస్థే హైద్రాబాదునుంచి ఆరోజే కమ్యూనిస్టులకు రజాకార్లకు జరిగిన పోరాటవార్త నొకదానిని పంపింది. అదిమాత్రం లోపల ఎక్కడో చివర వేశాయి. ఇలా ఎందుకు ఈ పత్రికలన్నీ వేశాయి? పెట్టుబడిదారుల లాభాలకోసం వారి ప్రయోజనాల్ని రక్షించుకునేందుకోసం ఏర్పర్చబడ్డ పత్రికలకి యింత కంటె పెద్ద అవకాశం ఎక్కడ దొరుకుతుంది? దొరకనే దొరికారు కమ్యూనిస్టులని అక్కసు వెళ్ళబోసుకున్నారు. ఎవరైన తమమీద చేయబడే దుష్ప్రచారాల్ని ఖండిస్తే దానిని కూడా వేస్తాయి. కాని యిదికూడా మన పత్రికలలో మృగ్యం అయిపోయింది. ఎ.పి.ఐ. సృష్టించిన దానిని ఖండిస్తూ తెలంగాణా ప్రజానాయకులు, కమ్యూనిస్టుపార్టీ ప్రకటన పంపితే కొన్ని పత్రికలు అసలు వెయ్యనే లేదు. కొన్ని కత్తిరింపులు పెట్టాయి. తెలుగు పత్రికలలో నవయుగ ఒక్కటే పూర్తిగా ప్రకటించింది ఈ రోజుకు కూడ నైజాంలో కమ్యూనిస్టు పార్టీ ఆంధ్రమహాసభ చేసే పోరాటవార్తలు వస్తున్నాయి. మన తెలుగు పత్రికలలో కూడ పడ్తున్నాయి. నైజాం ప్రభుత్వం వారంట్లు రద్దు అంటూనే యింత మంది కమ్యూనిస్టులు చచ్చారు అంతమంది చచ్చారు అని ప్రకటిస్తోంది. నిజంగా పత్రికా స్వాతంత్ర్యంమీద సత్యవార్తలమీద నమ్మకముంటే, వాటినే ఆచరణలో పెట్టాలంటే, ఎవరైనా చేసినతప్పును దిద్దుకోవాలి.

ప్రజలలో యీ పత్రికలు చేసిన గుండా చోరీ పనికి అసహ్యం కలగటమే కాక కోపం కూడ వస్తోంది. ఈ ఫలితాలను దిగమ్రింగ లేక అప్పుడే కొన్ని పత్రికలు అవి చేసిన తప్పును గురించి వ్రాశాయి. జాతీయ పత్రిక బొంబాయి క్రానికల్ మే 18 న సంపాదకీయంలో "నైజాంతో కమ్యూనిస్టులు కలిశారు అనేలా వార్త ప్రచురించటం జరిగింది......ఎ. పి. ఐ. ఇచ్చేటువంటి దురభిప్రాయాన్ని తొలగించవలసిన అవసరం వుంది" అని వ్రాసింది.

ఇంకొక జాతీయపత్రిక ఫ్రీప్రెస్ జర్నల్ మే 14న "వార్త సరియైనది అనే ఆధారం లేకపోతే దానిని నిలిపి ఉంచవలసింది. కాని సరియైనది అని నమ్మకమిచ్చేలా ప్రచురించటం జరిగింది...ఇటువంటి ఘోరాన్ని ప్రమాదవశాత్తు అనుకోటం ఎలా?" అని తిరుగు ప్రశ్న వేసింది. నేషనల్ స్టాండర్డు వ్యాఖ్యానకర్త "ఎటువంటి కమ్యూనిస్టు వ్యతిరేకులయినా కమ్యూనిస్టులు నైజాంతో చేతులు కలుపుతారని నమ్ముతారని నేననుకోను... (ఈ వార్త ప్రకటించటంవల్ల) జరిగిన అపరాధం చెప్పలేనంతది" అని రాశాడు.

బొంబాయి పత్రికలు యిలా తప్పును ఒప్పుకున్నాయని తెలుగుపత్రికలు యధాప్రకారంగానే ఉన్నాయి. నేటికీ రజాకార్లు కమ్యూనిస్టులు కలిశారనేలా హెడ్ లైన్లు పెడుతున్నాయి. విషయంలో అటువంటిది లేకపోయినా అభాండాన్ని వేయటానికి జంకటంలేదు సోదర పత్రికలు తప్పుఒప్పుకున్నా ఈ తెలుగు పత్రికలకు 'మెదడు పనిచేయ'టానికి ఎదురు తిరుగుతోంది. వీరికి తోడు ఈ అసత్య వార్తలనుబుజాన వేసికొని రంగా, కాశీశ్వరరావు వంటి ప్రముఖులు బయలుదేరారు. ఎన్నికలలో కార్మిక కర్షకులకు ఈ నాయకులు చేసిన వాగ్దానాలు కృష్ణా జిల్లా రైతులకు, కోయంబత్తూరు కార్మికులకు కేరళ ప్రజానీకానికి పోలీసు, యమ్.యస్.పి. మిలటరీలు బాగా నెరవేరుస్తున్నాయి. ఏమండీ రంగాగారూ! తమ సరిహద్దు పర్యటనల సారాంశమిదా లేక కాంగ్రెసు వర్కింగ్ కమిటీ సభ్యత్వ చలవా? నాలిక తాటిపట్టైయితే ఎన్నైనా కూస్తుంది. కాని తమబోటి పెద్దలు ముందూ వెనక చూడాలి. మీరుచేస్తూన్న ప్రచారం, ఈపత్రికలు చేస్తున్న ప్రచారంఎవరికి సాయం చేస్తుంది? తాము తెలంగాణావీరులకు ప్రజలకు ద్రోహం చేస్తున్నామనే ఇంగితజ్ఞానం లేదా? నైజాంతొత్తులు చేయాల్సినపని చేస్తున్నామని ఇప్పటికైనా గుర్తించలేదా? మీరు చేస్తున్న ఈ పవిత్రపనికి సమాధానం ఏమని చెప్తారు. చరిత్రలో మాయనిమచ్చగా తమ పేర్లు లిఖించుకుంటున్నామని పెద్దలు గుర్తిస్తే వారి ఈపోకడలకి వారు ప్రజలకు సమాధానం చెప్పుకోవలసి ఉంటుంది. మనపత్రికలు ఇప్పటికైనా చేసిన తప్పుకు క్షమాపణ చెప్పుకుంటూ మెలకువలో ప్రవర్తిస్తాయా?

'అవసానకాలంలోచీమకు రెక్కలువస్తాయి.' 'ఆరిపోయే దీపంగప్పమంటుంది' అలాగే నేటి పెట్టుబడిదారీవర్గ రాజకీయాలని ఎంతత్వరగా గుర్తిస్తే అంతమంచిది.

పేదరైతు, కూలీలపై

బుచ్చిదొడ్డా వారి దౌర్జన్యాలు

బుచ్చిదొడ్డావారు వారికి సంబంధించిన జమీందారీ గ్రామాలలోనూ, ఇతర గ్రామాలలోనూకూడ విపరీతమైన దౌర్జన్యాలు సాగిస్తున్నారు.

1. మునలపూడి: ఈ గ్రామంలో ఆది ఆంధ్రులు 30కుటుంబాలవారున్నారు. వీరిని ఏదో సాకుచెప్పి వారిని [illegible] కొట్టడం పైగా పోలీసులకు పట్టి ఇవ్వడం, వారు విచక్షణ లేకుండా పోలీసు లాకప్ లో 4 లేక 6 రోజులుంచి రెడ్డిగారి ఆజ్ఞమీద తరిమివేయడం జరుగుతోంది. వెట్టిచాకిరీకి రాలేదని ఈమధ్య మునలపూడి మాదిగల మీద కేసులు పెట్టినట్లు తెలుస్తోంది.

2. పెనమల్లి: గ్రామంలో ఉన్న బంజరు భూములన్నీ యెక్కువభాగం లచ్చారెడ్డిగారే ఆక్రమించి కూలీలకు ఉండటానికి కూడ జానెడు చోటు లేకుండా చేశారు. హరిజనులు వెట్టి చేయలేదని బావినీళ్ళు కూడా రానివ్వడం లేదని తెలుస్తోంది.

3. అరవపాలెం: 60 కుటుంబాల కాపులను, వారు 100 యేండ్లుగా కాపురముంటున్న ప్రదేశంనుంచీ దేవాలయం పుట్టినది మొదలుగ వారు వ్యవసాయం చేసుకొంటున్న దేవాలయ పొలాలనుంచి, ఆ నిరుపేదలను తరిమివేశారు.

4. పంచేడు: ఒక హరిజనుడు దొడ్డా వారి మాటను వ్యతిరేకించాడని, ఇంకా వ్యతిరేకించిన ఇతర ప్రజలకు మార్గం లేదని దోవలు కట్టేస్తున్నారు.

5. చెన్నూరు: వెట్టిచాకిరి - యెకరానికి రు 60 మొదలు రు 90 లు దాకా శిస్తులు ధాన్యరూపంలో వసూలు చేస్తున్నారు

దేశభక్తులందరూ బీదప్రజానీకానికి సాయపడాలని కోవూరుతాలూకా వ్యవసాయకూలీ సంఘమువారు కోరుతున్నారు.